

సోమవారం | 28 | జులై | 2025 ◆ పేజీలు : 3


# ఖమ్మం నగరపాలక సంస్థలో డిఆర్ఎఫ్ సిబ్బందికి విపత్తు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**: స్థానిక మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (DRF) బృందానికి 10 రోజుల పాటు విపత్తు నిర్వహణ శిక్షణ కార్యక్రమం నిర్వహించ బడుతోంది. ఈ శిక్షణలో భాగంగా విపత్తులు సంభవించినప్పుడు సిబ్బంది తమను తాము ఎలా రక్షించుకుంటూ, ప్రజలను ఎలా సురక్షితంగా కాపాడాలి అనే అంశాలపై ప్రాథమికంగా

మిగతా 2 లో...



- వైరారోడ్డులో రెండు ద్విచక్రవాహనాలను ఢీకొన్న కారు
- నలుగురు యువకులకు తీవ్రగాయాలు
- కాన్వాయ్ లో క్యాంపు కార్యాలయానికి వస్తు ఘటనను చూసి ఆగిన మంత్రి పొంగులేటి
- అధైర్యపడొద్దు నేనున్నానని భరోసా
- వెంటనే కిమ్స్ ఆసుపత్రికి తరలించాలని ట్రాఫిక్ సీఐ సాంబశివరావుకు ఆదేశాలు

# పైసా ఖర్చు లేకుండా వైద్యం అందించండి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** ఆపదలోనూ నేనున్నా అని మరోమారు చాటు కున్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరారోడ్డులోని ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలో ఆదివారం సాయంత్రం కారు ఢీకొన్న ప్రమాదంలో రెండు ద్విచక్రవాహనాలపై ప్రయాణిస్తున్న నలుగురు యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇదే సమయంలో కొత్తగూడెం నియోజవకర్గ పర్యటనను ముగించుకుని ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయానికి వస్తున్న మంత్రి పొంగులేటి ఆ ఘటనను చూసి కాన్వాయ్ ను ఆపారు.అధైర్య పడొద్దని నేనున్నానని ప్రమాదంలో గాయపడిన యువకులకు భరోసా ఇచ్చారు.అక్కడే ఉన్న ట్రాఫిక్ సీఐ సాంబశివరావును దగ్గరకు పిలిచి క్షతగాత్రులను త్వరగా కిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. పైసా ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందించాలని ఫోన్ద్వారా వైద్యులను ఆదేశించారు.



# ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులు

**సత్తుపల్లి జూలై27(ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు ఆదివారం వార్డ్ ఇంచార్జ్ మానుకోట ప్రసాద్ ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ఆదివారం శంకుస్థాపన చేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి నెరవేరని కల ఇందిరమ్మరాజ్యంతో సాధ్యమైందని,సత్తుపల్లి శాసనసభ్యురాలు నిరుపేదలకు ఇండ్లు ఇవ్వటం,వారి అదృష్టవని అన్నారు. పట్టణం అన్ని వార్డులలో సమతుల్యంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవటం, వారు నిర్మించుకోవటం అదృష్టవని తెలియజేశారు. అదేవిధంగా తామర చెరువు దగ్గర డ్రైనేజీ పూర్తిగా పూడుకుపోవడంతో జెసిబి సహాయంతో పూర్తిగా పరిశుభ్రం చేయగా నీళ్లు వెళ్ళటానికి అనుకూలంగా వర్షాకాలం కాబట్టి నీరు నిలవ ఉంటే అనేక రకమైన వ్యాధులు వస్తాయని ఉద్దేశంతో వార్డు ప్రజల కోసం చేపించానని అన్నారు.ఆయన వెంటఅబ్రహం,బేతి జ్యోతి, చింతల సురేష్,గురుబ్రహ్మం లు ఉన్నారు.

# పేకాట స్థావరం పై దాడి




- 12 మంది పై కేసు నమోదు.
- ఆరు బైకులు 9 సెల్ ఫోన్స్ స్వాధీనం.
- 25 వేల 700 నగదు పట్టివేత. కారేపల్లి

2 లో...

# కాంగ్రెస్ లో చేరికలు జోరు...

- రాయన్నపేట గ్రామంలో భారీ ఎత్తున కాంగ్రెస్ లోకి చేరికలు
- కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఉప ముఖ్యమంత్రి భట్టి సతీమణి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి



**బోనకల్,జులై 27,(ప్రజాజ్యోతి):** ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది.ఆదివారం ఒక్క రోజే మండల పరిధిలోని చిన్నబీరవల్లి,రాపల్లి,ఆల్లపాడు,బ్రహ్మణపల్లి గ్రామ బీఆర్ఎస్ నుంచి భారీగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్ సతీమణి నందిని విక్రమార్క సమక్షంలో రాయన్నపేట గ్రామంలో నిర్వహించిన సమావేశంలో కాంగ్రెస్ లోకి భారీ ఎత్తున చేరికలు జరిగాయి.నూతనంగా పార్టీలోకి చేరిన వారికి నందిని విక్రమార్క కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు,అనంతరం నందిని విక్రమార్క మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ఎస్ కుటుంబ పాలన కొనసాగించి

మిగతా 2 లో...

# ఖమ్మం నగరపాలక సంస్థలో డిఆర్ఎఫ్ సిబ్బందికి విపత్తు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ

(మొదటి పేజీ తరువాయి...)

అవగాహన కల్పించబడుతోంది.ప్రత్యేకంగా వరదల సందర్భంలో బోట్ ఎలా ఆపరేట్ చేయాలి, వరద ప్రభావిత ప్రాంతాలకి ఎలా చేరుకోవాలి, ప్రజలను ప్రమాదం లేకుండా సురక్షిత ప్రాంతాలకు ఎలా తరలించాలి అనే అంశాలపై ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతోంది. రోప్ రెస్క్యూ, సి పి ఆర్ (హృదయ ఆపద్బాంధవిక చర్యలు), ఫ్లోటింగ్ డివైసెస్ వినియోగం, ప్రాథమిక వైద్యం,రక్షణ సామగ్రి వినియోగం వంటి కీలక అంశాలపై అనుభవజ్ఞులైన నిపుణుల ద్వారా శిక్షణ కొనసాగుతోంది. ప్రత్యక్షంగా రెస్క్యూ సామగ్రితో ప్రాక్టికల్ డెమోస్ ఇవ్వడం ద్వారా డిఆర్ఎఫ్ సభ్యుల పనితీరును మెరుగుపరచే దిశగా ఈ శిక్షణ కొనసాగుతోంది. విపత్తుల సమయంలో సమర్థంగా స్పందించేందుకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే ఈ శిక్షణా శిబిరం ముఖ్య లక్ష్యం అన్నారు.

# పేకాట స్థావరం పై దాడి

**కారేపల్లి, జూలై 27,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలోని కోట మైసమ్మ ఆలయ పరిసర ప్రాంతంలో పేకాట స్థావరంపై ఆదివారం పోలీసులు జరిపిన దాడిలో ఆరు మోటార్ బైకులు, 9 సెల్ ఫోన్లు తోపాటు నగదు పట్టుకున్నారు. ఎస్సై బైరు గోపి తెలిపిన వివరాల ప్రకారం నేను మా సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామ సమీపంలో గల కోట మైసమ్మ ఆలయ పరిసరాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం తెలియడంతో వెంటనే ఆ స్థావరంపై దాడి చేశాము. ఆ దాడిలో ఇల్లందుకు చెందిన 12 మంది వ్యక్తులు పేకాడుతూ దొరికారు.వారి వద్ద నుండి 6 మోటార్ సైకిళ్ళు,9 సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నాము. అదేవిధంగా 26 వేల 700 ల నగదు స్వాధీనం చేసుకున్నాం .దీనికి సంబంధించి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి. గోపి తెలిపారు .ఈ దాడుల్లో కానిస్టేబుళ్లు భూక్య శంకర్, హరి, ఓంకార్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు ఇండోర్ స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలు

- ఖమ్మం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్



**సత్తుపల్లి ఆర్ సి. జూలై27(ప్రజా జ్యోతి) :**కల్లూరు మినీ స్టేడియం క్రీడా ప్రాంగణము నందు ఖమ్మం జిల్లాస్థాయి అథ్లెటిక్స్ 8 సంవత్సరముల వయసు వారికి పది సంవత్సరముల వయసు వారికి 12 సంవత్సరంల వయసు వారికి 14 సంవత్సరముల వయసు వారికి 16 సంవత్సరముల వయసు వారికి విడివిడిగా క్రీడా పోటీలు నిర్వహించడం జరిగినది నిర్వహించిన క్రీడా పోటీల వివరాలు 1. 60 మీటర్ల పరుగు2. స్టాండింగ్ బ్రాడ్ జంప్..3. ఫైవ్ మీటర్స్ అప్రోచ్ లాంగ్ జంప్.. 4.కిడ్స్ జావే లెన్...5 ఖమ్మం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రథమ ద్వితీయ స్థానాలలో వచ్చినటువంటి వారు ఆగస్టు 7వ తారీకు జనగామలో జరిగేటటువంటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులకు వారి తల్లిదండ్రులకు అల్పాహారము మరియు మినరల్ వాటర్ లైన్స్ క్లబ్ కల్లూరు బాధ్యులు చలవాది నగేష్ ఎంతోదు రమేష్ ఎన్నర ఆనందరావు లైన్స్ క్లబ్ కల్లూరు సభ్యులు వారి యొక్క పూర్తి సహాయ సహకారంఅందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షఫిక్ అహ్మద్ అసోసియేషన్ బాధ్యతలు బి రవికుమార్ . ప్రియాంక .మరియు కల్లూరు మండల శిక్షకులు వ్యాయామ ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయటం జరిగినది.స్టేడియం ఇంచార్జ్ పసుపులేటి వీర రాఘవయ్య కోచులు కే రాధాకృష్ణ. సిహెచ్ త్రివేణి. గౌతమ్ రెడ్డి గోపి సతీష్‌కుమార్ ఫిజికల్ ట్రైనర్. ఎన్. నాగబాబు సీనియర్ క్రీడాకారులు తల్లిదండ్రులు పూర్తి సహాయ సహకారాన్నించి ఈ క్రీడలను విజయవంతం చేయటం జరిగినది మొత్తం 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.. కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని పత్తిపాటి నివేదిత క్రీడాకారులను ఆశీర్వదించి అభినందించడం జరిగినది.

# కాంగ్రెస్ లో చేరికలు జోరు...

(మొదటి పేజీ తరువాయి...)

దోచుకొని దాచుకోవడం తప్ప అభివృద్ధిని మరచిందన్నారు,ప్రజా ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలోనే ప్రజలకు అభివృద్ధి పథకాలు అందిస్తున్నామన్నారు,రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వెళ్తే ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖను నిర్వహిస్తూ సంక్షోభం నుంచి సంక్షేమం వైపు తెలంగాణ రాష్ట్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు,రానున్న స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు ఏకగ్రీవం అయ్యేట్లు స్థానిక నాయకులు చూడాలన్నారు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించుకోవడం ద్వారా మనం అభివృద్ధిని మరింత వేగంగా చేసుకోవచ్చన్నారు,ఇప్పటికే గ్రామాల్లో అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇల్లు,మహిళలకు డ్వాక్రా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు,రైతు రుణ మాఫీ, ఉచిత కరెంటు,ఉచిత గ్యాస్, ఉచిత బస్ ప్రయాణం లాంటి పథకాలను అందిస్తున్నామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి అందరూ అండగా నిలవాలని కోరారు,పలువురు నేతలు హస్తం గూటికి క్యూ కడుతుండటం కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త జోష్ కనిపిస్తోంది. ఓ వైపు నేతల చేరికలు కొనసాగుతండగానే మరో వైపు ముఖ్యనేతలను కాంగ్రెస్ టచ్ లోకి తీసుకుండటం బీఆర్ఎస్ లో కలకలం రేపుతోంది.వీరితో పాటు మరి కొంత మంది ముఖ్యనేతలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్న ప్రచా రంతో ఎవరు ఏ క్షణాన కారు దిగబోతు న్నారో తెలియక గులాబీ క్యాడర్ క న్యూజన్ లోకి వెళ్తోంది,ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మాజీ జెడ్పి టిసి సుధీర్ బాబు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మార్పల్లి ప్రేమ్ కుమార్, మార్కెట్ కమి టీ డైరెక్టర్లు వట్టికొండ రామకృష్ణ, వం గాల రామారావు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు కందుల పాపారావు, నల్లమోతు సత్యనారాయణ,యువజన నాయకులు బిపి నాయక్,భద్రు నాయక్,యువజన కాంగ్రెస్ మండల నాయకుడు జన ప్రియకుమార్, మాజీ సర్పంచ్ లు భాగం శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు, మైనేని నారాయణ,నరసయ్య శాస్త్రి తదితరులు ఉన్నారు.

# ఘనంగా పగడాల మంజుల జన్మదిన వేడుకలు



**కారేపల్లి, జూలై 27, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు, ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘ నాయకురాలగు పగడాల మంజుల జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, కేక్ తినిపించి, ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలకు పైగా మంజుల కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ, అంచలంచలుగా ఎదిగి, నేడు రాష్ట్ర మహిళ నాయకురాలిగా గుర్తింపు తెచ్చుకుందన్నారు. మండలంలో పార్టీ అభివృద్ధికి ఆమె ఎనలేని కృషి చేసిందని కొనియాడారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఇంకా ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు. పగడాల మంజుల మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి, రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్, అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన ఉమా శంకర్, అడ్డగోడ ఐలయ్య, కడియాల సుధాకర్,ఎండీ హనీఫ్, డాక్టర్ పోలగాని శ్రీనివాసరావు, ఈసాల ఛాయాదేవి వెంకటేశ్వర్లు, మజీద్ పాషా,సట్టు వీరభద్రం, బోడ రవి, హేమలత బాలాజీ, మర్సకట్ల రోశయ్య ,చాగంటి వెంకటేశ్వర్లు (చిన్న), కొర్లకుంట అనిల్ ,భూక్య రాంబాబు, రమేష్, అనసూరి అప్పారావు, ఆదెర్ల రాములు, కోటి,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు

- సేవా కార్యక్రమాల్లో ముందంజలో వైరా లయన్స్ క్లబ్





**తల్లాడ(వైరా), జూలై 27 (ప్రజా జ్యోతి న్యూస్):** వైరా లయన్స్ క్లబ్ 19 సంవత్సరాలుగా డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఇంటర్నేషనల్ స్థాయిలో వైరా లయన్స్ క్లబ్ మంచి గుర్తింపు తీసుకుని వచ్చింది. 20వ సంవత్సరంలోకి అడుగెడుతున్న లయన్స్ క్లబ్ సామాజిక సేవల్లో మరింత చురుగ్గా సేవలు అందించాలని సంకల్పంతో ముందుకెళుతోంది. మనం ఉన్నా లేకపోయినా చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తించుకునే విధంగా సేవలందించాలని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ పిలుపుమేరకు మనిషి ఎంత సంపాదించినప్పటికీ తనతో ఏమి తీసుకుపోడు అని సారాంశంలో సేవా కార్యక్రమాల్లో ముమ్మురంగా వైరా లయన్స్ క్లబ్ సేవలందిస్తోంది సమాజంలో అట్టడుగున ఉన్న నిరుపేద వర్గాలను ఆదుకోవడంతోపాటుగా నిరుపేద పేద విద్యార్థులకు ఉన్నత స్థాయి చదువులు కోసం వందలాది మందిని క్లబ్బు అండగా ఉండి చేయూతనందించింది. గత 15 సంవత్సరాలుగా అనేకమంది విద్యార్థులకు రాయితీతో లాప్టాప్ లు దివ్యాంగులకు సైకిల్స్ ట్రై సైకిల్స్ కృత్రిమ పరికరాలు అందించి క్లబ్ అందించి మనలను పొందింది క్లబ్ సభ్యులందరూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి క్లబ్ సభ్యులు సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాల్లో చేయూతనందించారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ గవర్నర్ గా ఉన్న సమయంలో 6 కోట్లకు పైగా పర్మినెంట్ ప్రాజెక్టులు చేపట్టింది అదే స్ఫూర్తితో ఆయన చొరవ తో లయన్స్ క్లబ్ పర్మినెంట్ ప్రాజెక్టులుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అనేక మౌలిక సదుపాయాలు అందించింది విద్యార్థిని విద్యార్థులకు రాయితీతో కూడిన బస్సు పాసులను అందించింది పర్మినెంట్ ప్రాజెక్టుగా టీవీలు బెంచీలు వాటర్ ట్యాంకులు బోర్లు గ్రంథాలయాలు ఏర్పాటు చేసింది ప్రజలకు అందుబాటులో ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేసింది. అంగన్వాడి కేంద్రాల్లో వంట సామాగ్రి నీ పిల్లలకు దుస్తులను అందించింది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు వాటర్ ఫిల్టర్లు మైక్ సెట్ బీరువాలు, పదో తరగతిలో ఉత్తమ ర్యాంకు సాధించిన వారికి ఆర్థిక ప్రోత్సాహక బహుమతులు అందించింది ప్రభుత్వాలు చేయలేని అనేక సదుపాయాలు అందించి వైరా లయన్స్ క్లబ్ ప్రజల మన్నులను పొందింది లయన్ కాప గోపాలరావు ఆదిలక్ష్మి దంపతులు తమ సొంత స్థలాన్ని వైరా లయన్స్ కంటి హాస్పిటల్ నిర్మించేందుకు ముందుకు వచ్చారు. అదే స్థలంలో వైరా లయన్స్ కంటి హాస్పిటల్ నిర్మించారు హాస్పిటల్ చైర్మన్ గా డాక్టర్ మురళీకృష్ణ బాధ్యతలు నిర్వహిస్తూ గత ఆరు సంవత్సరాలుగా దాదాపు లక్షలాదిమంది నిరుపేద వృద్ధులకు అన్ని వర్గాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి రాయితీతో కూడిన ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఆప్తాల మీస్ట్ లయన్ ఉండ్రు శ్యాంబాబు వరలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వైరా పాలేరు సత్తుపల్లి అశ్వరావుపేట నియోజకవర్గాల్లో కృష్ణా జిల్లాలోని గ్రామాల్లో అనేక కంటి వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి కంటి పరీక్షలు నిర్వహించి నిష్ణాతులైన వైద్య బృందం చే అధునాతన పరికరాలతో అవసరమైన వారికి కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి జిల్లా 320 ఈ మల్టిపుల్ లో అనేక అవార్డులను అందుకున్నారు వైరా లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు అందరి సహాయ సహకారాలతో నిరుపేద మహిళలకు



రాయితీతో కూడిన కుట్టు మిషన్లను జీవనోపాధి కోసం తోడ్పాటు అందించారు. నిరుపేదలకు నిత్యవసర సరుకులు పట్టణంలో డయాబెటిస్ క్యాంపులు ఐ బాల్స్ సేకరణ క్యాన్సర్ పై అవగాహన సదస్సులు నిర్వహించింది వైరా లయన్స్ క్లబ్ ద్వారా హార్ట్ అండ్ ఐ ఫౌండేషన్ ద్వారా అనేక మందికి రాయితీతో కూడిన గుండె శాస్త్ర చికిత్సలు నిర్వహించింది. అదేవిధంగా మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ తోఫా క్రిస్టమస్ కానుక వినాయక విగ్రహాలు అందించింది మహిళను ప్రోత్సహించే విధంగా బతుకమ్మ ఆటలు పోటీలు ముగ్గుల పోటీలు నిర్వహించింది క్లబ్ సభ్యుల పుట్టినరోజు పెళ్లిరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు పూర్వపు క్లబ్ అధ్యక్షులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు జిల్లా 320 ఈ ద్వారా లయన్స్ క్లబ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు తీసుకొని వచ్చి లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్అవార్డులు రివార్డులను అందుకొనిమల్టిపుల్ లో క్లబ్ ను నెంబర్ వన్ స్థానంలో నిలిపారు మరెన్నో సేవలందించిందిగాను ఎం జె ఎఫ్ పి ఎం జె ఎఫ్ అయిన లయన్స్ డాక్టర్ కాప మురళీకృష్ణడాక్టర్ కాప చంద్రకళ ఉండ్రు శ్యాంబాబు చింత నిప్పు వెంకటయ్య లగడపాటి ప్రభాకర్ రావు చింతోజు నాగేశ్వరరావు నాళ్ళ నాగేశ్వరరావు లయన్స్ క్లబ్ నాయకులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ రావు మాదినేని దుర్గాప్రసాద్ మాదినేని సునీత గజ్జల కృష్ణమూర్తి డాక్టర్ పెండ్యాల భాస్కరరావు డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ దారెల్లి కోటయ్య ఏపూరి రాజారావు మిట్టపల్లి సత్యంబాబు పెనుగొండ ఉపేందర్ రావ్ ఏడు నూతల బుచ్చి రామారావు చింతలపూడి వెంకటేశ్వరరావు అబ్బూరి రమేష్ చెరుకూరు శ్రీనివాసరావు గద్దె నీరజ మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ నాగభూషణం సూతకాని జైపాల్ మిట్టపల్లి నాగి మరికంటి రాంగోపాల్ రాయపూడి వెంకటేష్ కొల్లా రాంబాబు పుతుంబాక ఇంద్రాణి కన్యదారి హనుమాయమ్మ నూకల అన్నపూర్ణ ముళ్ళపాటి సీతారాములు మిట్టపల్లి శ్రీనివాసరావు గద్వాల రవీందర్ వజినేపల్లి చక్రవర్తి వనమా మల్లికార్జునరావు మిట్టపల్లి నాగేశ్వరరావు తదితరులు సహకారంతో క్లబ్బు అన్ని రంగాల్లో ముందంజలో ఉంది.

